క్లుప్తంగా

కౌన్సిలర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే బొల్లా

వినుకొండ(నూజెండ్ల): అనారోగ్య కారణంగా పట్టణంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్న వినుకొండ పట్టణంలోని 14వ వార్డు కౌన్సిలర్ మురికిపూడి జయరాజును ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు జయరాజు ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు వైఎస్సార్ సీపీ నాయకులు ఉన్నారు.

కబడ్డీ పోటీలకు ఇరువురి ఎంపిక



రొంపిచర్ల: మండలంలోని వి.రెడ్డిపాలెంలో గల ఏపీ మోడల్‌స్కూల్ జూనియర్ కళాశాలకు చెందిన ఇరువురు విద్యార్థులు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించారని ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రవినాయక్ శనివారం తెలిపారు. ఈ నెల 6వ తేదీన గుంటూరులో నిర్వహించిన అండర్ 19 విభాగంలో రామావత్ జైశివనాయక్, కుమ్మెత త్రివేణిలు అర్హత సాధించారన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను, శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడిని ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు.

వక్తృత్వ పోటీలకు ఆహ్వానం

చిలకలూరిపేట: రోటరీ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ అనుబంధ డిగ్రీ కళాశాలల స్థాయి విద్యార్థులకు ఈ నెల 15న వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు క్లబ్ కార్యదర్శి ఎ.వేమనరెడ్డి తెలిపారు. క్లబ్ మాజీ అధ్యక్షుడు తియ్యగూర కోటిరెడ్డి స్మారకార్థం నిర్వహిస్తున్న ఈ పోటీలలో వ్యాసరచనకు సంబంధించి తెలుగుభాష- భవితవ్యం అనే అంశంపై ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహిస్తామన్నారు. కళాశాలకు సంబంధించి ఒక విద్యార్థికి మాత్రమే అవకాశం ఉంటుందన్నారు.ఆసక్తి కలిగిన విద్యార్థులు తియ్యగూర యశ్వంత్‌రెడ్డి సెల్ నంబర్ 93939 56868కు సంప్రదించాలన్నారు.

వినుకొండలో విద్యాశాఖ ఆటల పోటీలు



వినుకొండ(నూజెండ్ల): జిల్లా విద్యాశాఖ, స్కూల్‌గేమ్స్ ఆధ్వర్యంలో పట్టణంలోని లయోలా హైస్కూల్లో వినుకొండ నియోజకవర్గ ఆటల పోటీల ఎంపికలు శనివారం ఎంఈవో జఫ్రుల్లా ప్రారంభించారు. అండర్-14, అండర్ -17 బాలబాలికల విభాగాల్లో కబడ్డీ, యోగా, టెన్నికాయిట్, ఖోఖో, త్రోబాల్, బాల్ బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్ ఎంపిక పోటీల్లో నియోజకవర్గంలోని నూజెండ్ల, వినుకొండ, బొల్లాపల్లి, శావల్యాపురం, ఈపూరు మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఆయా విభాగాల్లో నియోజకవర్గ జట్లను ఎంపిక చేయడం జరిగిందని నియోజకవర్గ కోఆర్డినేటర్ కేవీపీ రమణబాబు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు ఫాదర్ రవి, నాగలక్ష్మి, ఎం.విజయభాస్కర్, వ్యాయాయ ఉపాధ్యాయులు ఆర్.రాధాకృష్ణమూర్తి, వైవీ చిరంజీవిరావు, ఎస్.రూత్‌కుమారి, వీరాంజనేయులు, మనీ, వెంకటరత్నం, అంకారావు, బాబు, వెంకటేశ్వర్లు, వీరాంజనేయులు, యేసురాజు, సుధారాణి, అనురాధలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలి

శావల్యాపురం: ఎన్నికల కమిషనర్ ఆదేశాలు మేరకు 18 సంవత్సరాల నిండిన వారందరికి ఓటు హక్కు కల్పించాలని నియోజకవర్గ ఎన్నికల అధికారి (ఈఆర్‌వో) కందుల శ్రీరాములు అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బీఎల్‌వోలకు సమావేశం నిర్వహించారు. మండలంలోని 15 గ్రామపంచాయతీలో 34 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో బీఎల్‌వోలు ఫిర్యాదులకు తావు లేకుండా పారదర్శకంగా తమ విధులు నిర్వహించాలన్నారు. ఈసమావేశంలో డిప్యూటీ తహసీల్దారు షేక్ జాన్‌సైదులు,ఆర్‌ఐ తులసి, ఏఎస్‌వోలు పాల్గొన్నారు.

అల్లర్లకు పాల్పడితే చర్యలు తప్పవు

ఈపూరు: అల్లర్లకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నరసరావుపేట డీఎస్పీ మహేష్ అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌ను సాధారణ తనిఖీల్లో భాగంగా శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కేసుల వివరాలపై స్థానిక ఎస్‌ఐ మహమ్మద్ ఫిరోజ్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, హెచ్చరించారు. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో గ్రామాలపై పోలీసుల నిఘా ఎల్లప్పుడు ఉంటుందని తెలిపారు. ఆయన వెంట రూరల్ సీఐ సుధాకర్, తదితరులు ఉన్నారు.

నిరుపేదకు జగనన్న సురక్షతో మెరుగైన వైద్యం

- నిపుణులైన వైద్యులచే వైద్యసేవలు
- ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



వైద్యశిబిరంలో కళ్లజోళ్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

వినుకొండ(నూజెండ్ల): రాష్ట్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పట్టణ, గ్రామాల్లోని నిరుపేదలకు నిపుణులైన వైద్యులచే వైద్యసేవలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా నూజెండ్ల మండలంలోని పమిడిపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ద్వారా అందజేసిన కళ్లజోళ్లను ఎమ్మెల్యే బొల్లా పంపిణీ చేశారు. అలాగే వైద్యశిబిరంలోని సేవల గురించి, మందుల పంపిణీ గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో నాడు-నేడు కింద ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులను కల్పించారని, ఫ్యామిలీ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగ్య శ్రీ ద్వారా నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ మేడం జయరామిరెడ్డి, జెడ్పీటీసీ జడ్డా సుబ్బులు రామయ్య, మార్కెట్ యార్డు చైర్మన్ బత్తుల వెంకటేశ్వర్లు, మాజీ చైర్మన్ గంధం బాలిరెడ్డి, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ నక్కా నాగిరెడ్డి, వైద్యులు, అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

శావల్యాపురంలో...

శావల్యాపురం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పేదలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈపూరు మార్కెట్ యార్డు చైర్మన్ చుండూరి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండలంలోని మతుకుమల్లి గ్రామసచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఎంపీపీ స్కూలు ప్రాంగణంలో నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ యలగాల బసవయ్య, కారుమంచి సొసైటీ అధ్యక్షులు బొల్లా వెంకట సాంబశివరావు, నియోజకవర్గ ప్రోగ్రాం నోడల్ అధికారి నాగపద్మజ, తహసీల్దారు షేక్ జాన్‌సైదులు,మండల ప్రత్యేక అధికారి యం. వెంకటరెడ్డి, ఎంపీడీవో పేరుమీనా సీతారామయ్య, తహసీల్దారు షేక్ జాన్‌సైదులు, వైద్యాధికారులు వేముల వెంకట భాస్కర్, ఆర్.రాధాకృష్ణన్, చాంద్‌బాష, వంశీనాథ్, నటరాజన్, సూపర్‌వైజర్లు ఏడుకొండలు పాల్గొన్నారు.

గొనెపూడిలో..

నరసరావుపేట రూరల్: మండలంలోని గొనెపూడి గ్రామంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 358 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. శిబిరానికి హాజరైన వారిలో 199 మంది మహిళలు, 159 మంది పురుషులు, 8 మంది చిన్నారులు ఉన్నారు. కంటి సంబంధిత సమస్యలతో బాధపడుతున్న 122 మందికి పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో కోటప్పకొండ, పమిడిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ మమతప్రియ, డాక్టర్ సయ్యద్ ఇబ్రహీంలతో పాటు జనరల్ మెడిసన్ వైద్యుడు డాక్టర్ ఫణికుమార్, జనరల్ సర్జన్ డాక్టర్ వంశీమోహన్‌లు పాల్గొని వైద్య సేవలు అందించారు. ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ గడిబోయిన రామయ్య, ఎంపీటీసీ నమ్మిక వెంకట్రావు, గ్రామ పెద్ద చెంచయ్యలు శిబిరాన్ని పర్యవేక్షించారు.



చిరుమామిళ్లలో పరీక్షిస్తున్న డాక్టర్ నాగసుధీర్

చిరుమామిళ్ళలో...

నాదెండ్ల: ప్రభుత్వ విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులతో సామాన్యుడికి సైతం కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి అని ఎంపీపీ తలతోటి రాణి, జెడ్పీటీసీ కాట్రగడ్డ మస్తాన్‌రావు చెప్పారు. మండలంలోని చిరుమామిళ్ళ కాసు రాఘవమ్మ బ్రహ్మానందరెడ్డి ప్రాథమిక పాఠశాలలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య క్యాంపు నిర్వహించారు. నాదెండ్ల, గణపవరం పీహెచ్‌సీల వైద్యులు సాయిశ్వేత, ప్రియాంక, ఎల్.ప్రసాద్‌నాయక్, గుంటూరు బ్లూమ్స్ చిల్డ్రన్స్ ఆసుపత్రి వైద్యులు ఎం.నాగసుధీర్‌రెడ్డి, నరసరావుపేట లిఖిత సూపర్ స్పెషాలిటీ వైద్యులు సునీత, నరసరావుపేట లైఫ్‌లైన్ ఆసుపత్రి వైద్యులు రాజేంద్రనాథ్ రెడ్డి, నరసరావుపేట వీన్స్ ఆసుపత్రి వైద్యులు ఎం.గాయత్రి, వనిత, లోహిత హాజరయ్యారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార అవశ్యకత, పలు ఆహార పదార్థాల ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కళ్ల సమస్యలు ఉన్న వారికి కళ్లజోళ్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సింగారెడ్డి లక్ష్మి, రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ డైరెక్టర్ గాదె సుజాత, ఎంపీటీసీ యామర్తి సునీత, మండల పార్టీ అధ్యక్షుడు మద్దూరి కోటిరెడ్డి, జగనన్న సురక్ష మండల కన్వీనర్ అల్లడి రవికుమార్, నాదెండ్ల, గణపవరం సొసైటీలఅధ్యక్షులు కురుకుంట్ల వెంకటరెడ్డి, మంగు ఏడుకొండలు, నాదెండ్ల సొసైటీ మాజీ చైర్మన్ సింగారెడ్డి కోటిరెడ్డి, గద్దె కోటయ్య, జెట్టి బొల్లయ్య, గద్దె ఆంజనేయులు పాల్గొన్నారు.



శావల్యాపురంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

గట్టపల్లిలో...

బొల్లాపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకానికి మండలంలో విశేష ఆదరణ లభిస్తుంది. మండలంలోని గుట్లపల్లి సచివాలయంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని గ్రామ సర్పంచ్ వై.కీర్తి, ఎంపీటీసీ ఎం. వెంకట రమణలు ఉదయం 9 గంటలకు సచివాలయ పరిధిలోని హెల్త్ సెంటర్ వద్ద వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వెల్లటూరు పీహెచ్‌సీ వైద్యాధికారి జి. వీర నరేష్, బొల్లాపల్లి వైద్యులు ఎం.సాయివినూత్న, ప్రత్యేక వైద్యులు బి.రాంబాబు, రత్నవాణిలు వైద్య శిబిరానికి హాజరయ్యారు.

నల్లగార్లపాడులో..

రొంపిచర్ల: మండలంలోని నల్లగార్లపాడు గ్రామంలో వి.రెడ్డిపాలెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 322 మంది రోగులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో జనరల్ సర్జన్ డాక్టర్ నటరాజ్, గైనకాలజిస్ట్ డాక్టర్ భారతి, ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ రేవతిబాయి. జేపీఎస్ రెడ్డి పాల్గొని ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వైద్యపరీక్షలు అనంతరం రోగులకు అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు.

యడ్లపాడులో..



యడ్లపాడు సురక్ష శిబిరంలో వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ షేక్ నజీర్



యడ్లపాడు జేఎఎస్ క్యాంపులో మందులు వాడే విధానాన్ని వివరిస్తున్న వైద్య సిబ్బంది

యడ్లపాడు: ప్రజారోగ్య భద్రతే ముఖ్యమంతి జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని..అందులో భాగంగా రూపొందించిన పథకమే జగనన్న ఆరోగ్య సురక్ష అని ఎంపీపీ పిడతల ఝాన్సీ చెప్పారు. మండల కేంద్రమైన యడ్లపాడు -2 గ్రామ సచివాలయం పరిధిలోని జెడ్పీహైస్కూల్లో ఏర్పాటు చేసిన జేఎఎస్ క్యాంపును ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఎంపీపీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్యాంపు నిర్వహణ తీరును పరిశీలించారు. పీహెచ్‌సీ వైద్యులతో పాటు స్పెషలిస్ట్ వైద్యులు అందించే సేవలను చూసి ప్రశంసించారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కోసం రూపొందించిన పథకాలను నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి విడదల రజిని ఎంతో పారదర్శకంగా అమలు చేయడం అభినందనీయం అన్నారు. పేదలంతా జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం శిబిరంలో యడ్లపాడు పీహెచ్‌సీ వైద్యులు ఎం.ప్రభాకరరావు, స్పెషలిస్ట్ వైద్యులు కె పూజిత, ఎ.సంతోష్‌కుమార్, షేక్ నజీర్, బి.ప్రతాప్ హాజరై 482 మంది రోగులకు వైద్య సేవలు అందించారు. అలాగే 254 మందికి వివిధ రకాల వ్యాధి నిర్ధారక పరీక్షలు, మరో 158 మందికి కంటి సమస్యలపై పరీక్షలు చేసి 52 మందికి కళ్లజోళ్ల అవసరంగా గుర్తించి వారిపేర్లను నమోదు చేసుకున్నారు. వివిధ పరీక్షలు చేసి ఇంకా అదనంగా పరీక్షలు, వైద్య సేవలు, శస్త్ర చికత్సలు వంటివి అవసరమయ్యే 16 మందికిపై ఆసుపత్రులకు రిఫరల్ చేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం వంటల ప్రదర్శనను ఏసీడీపీవో నిర్మలా ప్రారంభించగా కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పి.రాధారాణి, ఎంపీడీవో వై.హనుమారెడ్డి, పంచాయతీ సర్పంచ్ కె.హేమ, ఎంపీటీసీ సభ్యుడు కీర్తి అరుణ్‌కుమార్, సచివాలయ మండల కన్వీనర్ రాచమంటి చింతారావు, పంచాయతీ కార్యదర్శి శశికళ, హైస్కూల్ హెచ్‌ఎం జి.విజయభారతి, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మహిళా పోలీసు, అంగన్‌వాడీ, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



చిరుమామిళ్లలో మందులు అందిస్తున్న వైద్య ఆరోగ్య సిబ్బంది



గుట్లపల్లి సచివాలయంలో వివరాలు నమోదు చేస్తున్న వైద్య సిబ్బంది



గొనెపూడిలో మహిళలకు రక్తపరీక్షలు నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బంది



గొనెపూడిలో ఓపీ విభాగం వద్ద పేర్ల నమోదు చేసుకుంటున్న గ్రామస్తులు

సెల్ఫీ విత్ కలెక్టర్



విద్యార్థులతో సెల్ఫీ దిగుతున్న కలెక్టర్ శివశంకర్

బాగా చదివి ప్రయోజకులు కావాలంటూ కలెక్టర్ సూచన

నాదెండ్ల: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులు ఉన్నతస్థాయిలో రాణిస్తున్నారని, విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో గొప్పగా ఎదగాలని జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ చెప్పారు. నాదెండ్ల మండలం అమీన్‌సాహెబ్ పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం ఆయన సందర్శించారు. ఈ నెల 3,4,5 తేదీల్లో ఆరు నుంచి పది తరగతుల విద్యార్థులకు ఎఫ్‌ఎ-2 పరీక్షలు జరిగిన విషయం విదితమే. ఈ పరీక్షల్లో టాపర్‌లుగా నిలిచిన విద్యార్థులతో కలెక్టర్ శివశంకర్ సెల్ఫీ దిగారు. ఆరో తరగతిలో కె.వశిష్టుడు, 7లో అనన్య, 8లో తోకల వెంకి, 9లో ఎం.వెంకటేశ్వర్లు, 10వ తరగతిలో ధరణి టాపర్లుగా నిలిచారు. వీరిని కలెక్టర్ అభినందిస్తూ సర్టిఫికెట్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో అత్యాధునిక సదుపాయాలు, ల్యాబ్‌లు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యాబోధన లభిస్తుందన్నారు. విద్యార్థులు చదువులో చక్కగా రాణించి తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.


కార్యక్రమంలో డీఈవో కె.శామ్యూల్, డిప్యూటీ డీఈవో వేణుగోపాలరావు, ఎంఈవో ఆంజనేయులు, హెచ్‌ఎం కె.పద్మజ, ఉపాధ్యాయులు ఎస్.కనకయ్య, మున్నంగి సుబ్బారావు, కె.సత్యనారాయణ, కె.సునీత, పి.శ్రీనివాసరావు, వి. దామోదర్ ఉన్నారు.

కోటప్పకొండలో సత్రం ఏర్పాటుకు స్థలం ఇప్పించండి

నరసరావుపేట: కోటప్పకొండ పుణ్యక్షేత్రంలో లంబాడి, సుగాలీలు సత్రం ఏర్పాటుచేసుకునేందుకు కావాల్సిన స్థలం ఇవ్వాలని ఆ వర్గ నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డిని కోరారు. శనివారం ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ కార్పొరేషన్ డైరక్టర్ పాలపర్తి వెంకటేశ్వరరావు సారధ్యంలో పలువురు నాయకులు పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం సమర్పించి మాట్లాడారు. అనంతరం తహసీల్దార్ ఆర్‌వీ రమణా నాయక్ కలిసి తమ కోరికను ఆయనకు వివరించారు. ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు బి.శ్రీను నాయక్, ఉపాధ్యక్షులు దేవర డేవిడ్, కోశాధికారి బి.రాంబాబునాయక్, విద్యార్థి కన్వీనర్ కె.వాగ్యానాయక్, గిరిజన విద్యార్థి సేన కేతావతు పాండునాయక్, గిరిజన నాయకులు హేమ్లనాయక్‌తో పలువురు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పిస్తాం

క్రిస్టియన్ సమాధులతోట పరదేసులో అన్నీ మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శనివారం మున్సిపల్, పోలీసు, విద్యుత్‌శాఖ అధికారులు, కమిటీ సభ్యులతో కలిసి క్రిస్టియన్‌పాలెంలోని శ్మశాన వాటికను పరిశీలించారు. లోపలి ప్రదేశాలను కలియతిరిగి అక్కడున్న పరిస్థితులను చూశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.రామ్మోహన్, మాదిగ, గిరిజన సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్లు కందుల ఎజ్రా, పాలపర్తి వెంకటేశ్వరరావు, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబరు మల్లెల అశోక్, వైఎస్సార్‌సీపీ నాయకులు మేరిబాబు పాల్గొన్నారు.



సమాధులతోట పరదేశులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

ప్రతి గడపకు సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి
- గురవాయపాలెంలో గడపగడపకు మన ప్రభుత్వం



గురవాయపాలెంలో కరపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

నరసరావుపేట రూరల్: ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మండలంలోని గురవాయపాలెంలో శనివారం రాత్రి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, పథకాలను వివరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పదముత్తం చిట్టిబాబు, ఎంపీపీ మూరబోయిన శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తన్నీరు శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ కురుగుంట్ల మాణిక్యాలరావు, తన్నీరు రామాంజనేయులు, గర్నెపూడి దాసు, గర్నెపూడి నాగయ్య, జాగర్లమూడి వసంతరావు పాల్గొన్నారు.

వ్యవసాయ లక్ష్యాలను పూర్తి చేయాలి

నరసరావుపేట ఏడీఏ మస్తానమ్మ



తూబాడులో పత్తి పొలాన్ని, పరిశీలిస్తున్న ఏడీఏ

నాదెండ్ల: ఈ క్రాప్ పంట నమోదు ఈనెల 9తో గడువు ముగుస్తున్నందున సచివాలయ వ్యవసాయ సిబ్బంది లక్ష్యాలను పూర్తి చేయాలని నరసరావుపేట ఏడీఏ మస్తానమ్మ చెప్పారు. మండలంలోని తూబాడు గ్రామంలో జరుగుతున్న ఈక్రాప్ నమోదు కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ ఏడాది ఆగస్టు 15 నుండి ఈక్రాప్ నమోదు ప్రారంభమైందని, రైతులు ఈకేవైసీ చేయడానికి మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 10 గంటల వరకూ సచివాలయానికి వచ్చి ఈకేవైసి చేయించుకోవాలన్నారు. ఖరీఫ్‌లో 5600 ఎకరాల్లో పత్తి సాగైందని, గతేడాది కన్నా తక్కువగా నమోదైనట్లు తెలిపారు. కంది 370 ఎకరాల్లో సాగైందన్నారు. ప్రస్తుతం పత్తిలో అక్కడక్కడా గులాబీరంగు పురుగు ఆనవాళ్లు కనిపిస్తున్నాయన్నారు. రైతులు ఎకరాకు 10 లింగాకర్షక బుట్టలుఏర్పాటు చేసుకుంటే ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఒక లింగాకర్షక బుట్టకు మూడు రోజుల వ్యవధిలో 8 రెక్కల పురుగులు ఉన్నట్లయితే గులాబీరంగు పురుగు ఉధృతి ఉన్నట్లు గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. మొదటి దశలో వేపగింజల కషాయంతో ఎకరాకు 1500 పీపీ ఒక లీటర్ నీటికి 5 ఎంఎల్ కలిపి వినియోగించాలన్నారు. రెండో దశలో థయోడిక్రాప్ లేదా ప్రొఫినోఫాస్‌ను లీటరుకు 1ఎంఎల్ వినియోగించాలన్నారు.

రైళ్లలో చైన్‌లాగటం, రాళ్లు వేయటం చేయొద్దు

హెచ్చరించిన ఆర్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్



స్థానిక ఆర్‌పీఎఫ్ కార్యాలయంలో మాట్లాడుతున్న ఇనస్పెక్టర్ తిరుపతిరావు

నరసరావుపేట: రైళ్లలో చిన్న చిన్న కారణాలకు చైన్ లాగుటం, వేగంగా వెళ్లే రైళ్లపై రాళ్లువేయటం లాంటి చర్యలకు ఎవరూ పాల్పడవద్దని ఆర్‌పీఎఫ్ ఇనస్పెక్టర్ జి.తిరుపతిరావు హెచ్చరించారు. స్థానిక కార్యాలయంలో ఆర్‌పీఎఫ్ సర్కిల్ పరిధిలోని నుదురుపాడు నుంచి కంభం రైల్వేస్టేషన్ల వరకు చైన్ లాగడం, రాళ్లు రువ్వడం వంటి పనులు చేయటం ద్వారా జరిగే పరిణామాలపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఈ చర్యల వల్ల రైల్వేకు, ప్రయాణీకులకు సమయం వృధాతో పాటు, రాకపోకలకు అంతరాయం కలుగుతుందన్నారు. రాళ్ల దాడి వల్ల ప్రయాణికులు గాయాల పాలవుతారన్నారు. రైల్వే ఆస్తులకు నష్టం వాటిల్లుతుందని వెల్లడించారు. ఈ మధ్యకాలంలో ఎల్‌హెచ్‌బీ కోచ్‌లలో ప్రయాణికులు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు అలారం చెయిన్ సపోర్ట్ తీసుకోవటం, దిగాల్సిన గమ్యస్థానంలో నిద్రపోయి దిగకుండా హడావుడిగా చైన్‌లాగి ట్రైన్ ఆపే ప్రయత్నం చేయటం లాంటి సంఘటనలు జరుగుతున్నాయన్నారు. దీనికి సంబంధించి తాము రైల్వేచట్టం ప్రకారం కేసులు నమోదు చేసి కోర్టు ఎదుట హాజరు పర్చాల్సివస్తుందన్నారు. గత తొమ్మిది నెలల వ్యవధిలో చైను లాగిన సంఘటనలపై 35 కేసులు నమోదు చేశామన్నారు. ట్రైన్, పరిసర ప్రాంతాల్లో సిగరెట్ లాంటి పొగ తాగిన వారిపై ఐసీపీ 468 కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల రైలు పట్టాలపై పశువులు సంచరించటంపై పది కేసులు నమోదు చేసి వారిపై చర్యలు తీసుకున్నామన్నారు. ఈ సమస్యలపై ప్రజలు, ప్రయాణీకులు అప్రమత్తతో వ్యవహరించాలని కోరారు. ఏఎస్‌ఐ సుభాని హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

బాల్యసఖా.. నేనున్నా..

స్నేహితుడిపై ఉదారత చాటుకున్న మాజీమంత్రి కాసు



నరసరావుపేట: అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న తన చిన్ననాటి స్నేహితుడిని మాజీమంత్రి కాసు వెంకటకృష్ణారెడ్డి రూ.1 లక్ష సహాయం అందించి ధైర్యం చెప్పి తన స్నేహశీలతను చాటుకున్నారు. శనివారం గుంటూరు లలిత సూపర్ స్పెషాలిటీ హాస్పటల్లో కొద్దిరోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న చిన్ననాటి స్నేహితుడు శర్మను పరామర్శించారు. వైద్యం అందిస్తున్న హాస్పిటల్ అధినేత డాక్టర్ విజయతో మాట్లాడి తన స్నేహితుడు శర్మకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. స్నేహితుడికి నేనున్నానంటూ ధైర్యం చెప్పి భరోసా ఇచ్చారు. సయ్యద్ కరిముల్లా. ఫరీద్, చెంచిరెడ్డి, కపలవాయి శివప్రసాద్, ఉప్పలపాడు బుల్లబ్బాయి పాల్గొన్నారు.